PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 71 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు మంగళవారం 16 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## పుట్టినరోజు కానుక.. కొత్త రేషన్ కార్డుల పంపిణీకి సీఎం విజయ్ శ్రీకారం

తమిళనాడులో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

తన పుట్టినరోజైన జూన్ 22న కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం విజయ్

మొదటి విడతలో 46,000 కార్డులు పంపిణీ చేయనున్నట్లు అధికారులు వెల్లడి

జనవరి నుంచి 2.25 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు తెలిపిన పౌరసరఫరాల శాఖ

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను (రాణా) మరింత బలోపేతం చేసి, అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో జూన్ 22న ఆయన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

# దేశ సమగ్రత- సమైక్యతే జనసేన పార్టీ ఆత్మ

# దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులతో పోరాడుతాం

ఢిల్లీ మెడలు వంచుతామనే నాయకులకు ఇక్కడకు వస్తే మాటలు రావు

దేశ విధ్వంసం ఆలోచనలకు పార్టీ వ్యతిరేకం- త్యాగాలకు, పోరాటాలకు నెలవైన ఢిల్లీ దేశభక్తికి కేంద్రం

ప్రతి భారతీయుడి కల దేశరాజధానితో ముడిపడి ఉన్నాయి

జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలం విస్తరిస్తోంది

పార్టీ ఎంపీలు దేశంలోని అన్ని అంశాలపై గళాన్ని వినిపించాలి

జెన్ జీ తరానికి దేశభక్తితో కూడిన విలువలను అందించాలి

'జాతీయ సమైక్యత కోసం.. సేన ప్రస్థానం ' సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

2




## ఢిల్లీ మెడలు వంచుతామంటారు.. ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు: పవన్ చురకలు

ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం' ప్రత్యేక సమావేశం

అధికారం కోసం పార్టీ పెట్టలేదని పవన్ కల్యాణ్ స్పష్టీకరణ

దేశ సమగ్రతే జనసేన ప్రధాన లక్ష్యమని వెల్లడి

తెలంగాణ ఏర్పాటును తాను వ్యతిరేకించలేదన్న జనసేనాని

విభజన జరిగిన తీరుపైనే తన ఆవేదన అని వ్యాఖ్య

ఢిల్లీ

జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా 'జనసేన ప్రస్థానం-జాతీయ సమగ్రత కోసం' అనే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు పవన్




2

## దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు.. కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు

కష్టపడే నాయకుడని ప్రశంసలు

బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు

అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు



2

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు.. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం

గూగుల్‌తో కలిసి పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు

ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో భాగస్వామ్యానికి అంగీకారం

లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులపై వైసీహెచ్ గ్రూప్‌తో చర్చలు

ఏపీలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సీఎం ప్రతిపాదన

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతతో పాటు ఇతర కీలక రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, టెక్ దిగ్గజం గూగుల్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఇరుపక్షాల సమన్వయంతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు

2




## ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం.. విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం

వేసవి సెలవుల అనంతరం తెలంగాణలో పాఠశాలలు పునఃప్రారంభం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సర్కార్

వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి మాల్ట్ పంపిణీ

విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సందేశం

రాష్ట్రవ్యాప్తంగా 1,269 పాఠశాలల్లో 1.44 లక్షల మందికి ప్రయోజనం

తెలంగాణ

వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.




ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను

2

## సతీసమేతంగా రుద్రాభిషేకంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

రాష్ట్ర శ్రేయస్సు కోసం లోకేశ్, బ్రాహ్మణి దంపతుల రుద్రాభిషేకం

హైదరాబాద్ నివాసంలో మంత్రి లోకేశ్ దంపతుల ప్రత్యేక పూజలు

ఏపీ ప్రజల సంక్షేమం కోరుతూ మహాశివుడికి లోకేశ్ పూజలు

లోకేశ్, బ్రాహ్మణి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి నారా బ్రహ్మణి దంపతులు సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ వారు మహాశివుడికి ఈ పూజలు చేశారు.

పవిత్రమైన సోమవారం సందర్భంగా, వేద పండితుల మార్గదర్శకత్వంలో ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో

2



# ఢిల్లీ మెడలు వంచుతామనే నాయకులకు ఇక్కడకు వస్తే మాటలు రావు

ఢిల్లీ

'దేశ సమగ్రత, సమైక్యతకు ఏ ఆటంకం వచ్చినా జనసేన పార్టీ ముందుండి పోరాడుతుంది. దేశమే ఫస్ట్.. మిగతావన్నీ నెక్ట్స్ అనేది పార్టీ విధానం... నినాదం. విభజన వాదాలు, ప్రాంతీయ విద్వేషాలు, ప్రజల్లో విబేధాలు సృష్టించే శక్తులపై జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పోరాడుతారు. ఎన్నో చారిత్రక పోరాటాలకు నెలవైన ఢిల్లీ నేల నుంచి జనసేన పార్టీ దేశమంతటికీ వినిపించేలా చెప్పేదొక్కటే... దేశానికి ప్రమాదకరంగా, దేశ విచ్ఛిన్ననానికి కుట్రలు పన్నే ఏ శక్తితో అయినా మేం బలంగా పోరాడుతాం. దేశ సమైక్యత, సమగ్రతకు భంగం వాటిల్లే చర్యలను తప్పకుండా అడ్డుకుంటాం' అని జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. దేశ రాజధాని ఢిల్లీ మెడలు వంచుతాం అని మాట్లాడే ఆంధ్రప్రదేశ్ నాయకులకు ఢిల్లీ రాగానే అవేవీ గుర్తుండవు. మాట కూడా రాదు. జనసేన పార్టీ ఢిల్లీ వేదికగా అధికారం కోసమో, పదవుల కోసమో, ప్రాపకం కోసమో, నిరసనల కోసమో రాలేదు. దేశభక్తితో, జాతి సమగ్రత కు నిలబడాలనే విశాలమైన దృక్పథంతో ముందుకు వచ్చిందని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జనసేన పార్టీ తలపెట్టిన 'జాతీయ సమైక్యత కోసం.. సేన ప్రస్థానం' సమావేశం సోమవారం జరిగింది. వందేమాతరం సంపూర్ణ గీతం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రారంభోపన్యాసం చేస్తూ "2014లో జనసేన పార్టీ ప్రస్థానం ప్రారంభించినప్పుడు అధికారం, పదవులు అనే ఆలోచన లేదు. దేశానికి ఏం చేయాలి. దేశ సమైక్యతను, సమగ్రతను ఎలా కాపాడాలి అనే ఆలోచనతోనే జనసేన ప్రస్థానం మొదలయ్యింది. జనసేన పార్టీ దేశభక్తితో నిండిన ఆలోచనలతోనే ముందుకు సాగింది. దేశాన్ని బలోపేతం చేయడం, దేశ సమగ్రత, దేశ శ్రేయస్సు మాత్రమే అంతిమ లక్ష్యాలుగా పార్టీ ప్రయాణం సాగింది.. ఇక మీదటా సాగుతుంది. దేశం కోసం త్యాగం చేసిన ఎందరినో స్మరించుకుంటూ, వారి ఆశయాలను అందిపుచ్చుకొని పార్టీ ముందుకు వెళ్తుంది. 12 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాం. పరాజయాలను చవిచూశాం. పూర్తిగా ఆశలు కోల్పోయిన రోజులున్నాయి. క్లిష్ట పరిస్థితుల నుంచి ఈనాడు 20 లక్షల మంది పార్టీ కోసం బలంగా నిలబడే సైన్యాన్ని తయారు చేశాం.

జనసేన సిద్ధాంతాలు బలపడుతున్నాయి

జనసేన పార్టీ సిద్ధాంతాలు, భావజాలం దేశంలో అందరినీ ఆకర్షిస్తున్నాయి. దేశం కోసం ఆలోచించే పార్టీ విధానం అందరికీ పార్టీని దగ్గర చేస్తోంది. దీని ఫలితమే కర్ణాటక, కేరళం, తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి పార్టీలో చేరేందుకు, ఆయా ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంతాలను విస్తరించేందుకు చాలామంది ముందుకు వస్తున్నారు. పార్టీని ఆయా రాష్ట్రాల్లో విస్తరించేలా పనిచేస్తామని చెబుతున్నారు. ఇది జనసేన పార్టీ భావజాలం విస్తృతం అవుతోందనే సంకేతాలను ఇస్తోంది. నిస్వార్థంగా దేశ ప్రయోజనాలే ముఖ్యంగా పని చేస్తే అంతా ఏకమై మనల్ని ముందుకు నడిపిస్తారనడానికి ఇది ఉదాహరణ. భిన్నప్రాంతాలను, ప్రజలను సిద్ధాంత బలంతో అనుసంధానం చేయడం, సమాజాన్ని ఏకంగా చేయడం జనసేన పార్టీ విధానం. ఎప్పటికీ జనసేన పార్టీ తొలి ప్రాధాన్యం దేశం మాత్రమే. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటమే పార్టీ మూల సిద్ధాంతం.

ఢిల్లీ నేల... దేశ ఔన్నత్యానికి నిలువెత్తు సాక్ష్యం

జాతీయ సమైక్యత కోసం.. జనసేన ప్రస్థానం సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో పెట్టడానికి కారణం ఉంది. ఢిల్లీ నేల ఉన్నతమైన న్యాయ వ్యవస్థకు, పాలన వ్యవస్థకు, రక్షణ, కార్యనిర్వాహణ వ్యవస్థకు నెలవు. ఎన్నో త్యాగాలు, పోరాటాలకు సాక్ష్యం. మన దేశ ఔన్నత్యానికి, గొప్పదానికి, ప్రతి భారతీయుడి కలలకు నిలువెత్తు ప్రతిరూపం. ఇలాంటి గొప్ప భూమిలో జనసేన పార్టీ దేశ సమగ్రత సమావేశాన్ని నిర్వహించాలని భావించాను. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన సైనికుల గుర్తుగా ఇండియా గేట్ ఉంటుంది. దేశ విభజన సమయంలో సుమారు 2 కోట్ల మంది నిరాశ్రయులయ్యారు. 18 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. బ్రిటీషు వారు వెళ్తూ వెళ్తూ దేశాన్ని కల్లోలితం చేశారు. మత ప్రాతిపదికన విభజించారు. 536 సంస్థానాలతో ఉన్న దేశాన్ని ఐక్యం చేయడానికి దేశ మొదటి హోంమంత్రి వల్లభాయ్ పటేల్ పడిన శ్రమ, ఆలోచన అమేయం. నిజాం, జూనాగఢ్, ట్రావెన్ కోర్ వంటి పెద్ద సంస్థానాలు దేశంలో కలిసేందుకు మొదట ఒప్పుకోకున్నా, వారిని ఒప్పించి దేశాన్ని ఏకం చేయడంలో ఆయన చాలా కృషి చేశారు. ఆ సమయంలోనే పటేల్ దేశ సమగ్రతను కాపాడుకోవడం దేశానికి మొదటి ప్రాధాన్యం అని చెప్పారు. ఆయన చెప్పిన మాటను జనసేన పార్టీ అనుసరిస్తుంది. ఆచరిస్తుంది. నేటి రాజకీయాల్లో చాలామంది అధికారం కోసం దేశ సమగ్రతకు భంగం వాటిల్లేలా ప్రవర్తిస్తున్నారు. దీన్ని కచ్చితంగా జనసేన పార్టీ అడ్డుకుంటుంది.

దేశానికి చేటు తెచ్చే శక్తులపై రాజీ లేకుండా పోరాడుతాం

జనసేన పార్టీ మొదటి నుంచి తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించలేదు. తెలంగాణ ఏర్పాటుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరునే విమర్శించాం. ఉన్నతంగా, గౌరవంగా ఇవ్వాల్సిన రాష్ట్రాన్ని అసంబద్ధంగా ఇచ్చారు. దీంతోనే ఇప్పటికీ విభజన సమస్యలు, ఆస్తుల పంపకం సమస్యలున్నాయి. ప్రజల మధ్య విద్వేషాలను ప్రతిసారీ రెచ్చగొట్టడానికి ఇదే కారణం అవుతోంది. రాష్ట్రాన్ని సక్రమంగా ఇవ్వలేదని తెలంగాణ ప్రజలు ఇప్పటికీ భావిస్తున్నారు. దీంతోనే అశాంతి, అసంతృప్తి ఉన్నాయి. విభజన చేసిన తీరు ఈనాటికీ మానని గాయంగా ఉంది. అప్పట్లో సక్రమంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించని తీరునే నేను పదేపదే ప్రస్తావిస్తాను. మొన్నటికి మొన్న తెలంగాణలో జనసేన ఏర్పాటు చేసిన సభకు అనుమతి ఇవ్వలేదు.

కొన్ని కళ్ల ముందు జరిగే విషయాలను మనం చిన్నవిగా చూస్తాం. ఏమవుతుందిలే అని వదిలేస్తాం. చలి చీమలు కూడా పాముని చంపేస్తాయనే మాటను పెద్దలు చెబుతుంటారు. అలా చెడు చీమలు అన్ని కలిసి జాతిని, దేశాన్ని నాశనం కోసం ప్రయత్నాలు చేస్తే జనసేన పార్టీ బలంగా దాన్ని అడ్డుకుంటుంది. దేశానికి, జాతి సమగ్రతకు ద్రోహం చేసే ఎవరిని అయినా జనసేన వ్యతిరేకిస్తుంది. విభజన వాదాన్ని ప్రోత్సహించే వారిని జనసేన పార్టీ ఉపేక్షించదు. అలాంటి వారి పట్ల జనసేన గళం బలంగా ఉంటుంది. దక్షిణాదికి చెందిన కొందరు నాయకులు ఢిల్లీని మెడలు వంచుతాం.. వణికిస్తాం అని ప్రగల్భాలు పలుకుతారు. ఢిల్లీ రాగానే కనీసం నోరు కూడా పెగలదు. జనసేన ఢిల్లీ వేదికగా ఎప్పుడు దేశ ప్రగతి, ఉన్నతి, పురోగతి కోసమే ఆలోచన చేస్తుంది. ఇలాంటి గొప్ప వేదికను దేశ ఐక్యత, సమగ్రత కోసం ఉపయోగించుకుంటాం.

జనసేన ఎంపీలపై బృహత్తర బాధ్యత ఉంది

జనసేన పార్టీకి లోక్ సభలో ఇద్దరు ఎంపీలు, రాజ్యసభలో ఒక ఎంపీ బలం ఉంది. పార్టీ ఎంపీలపై చాలా పెద్ద బాధ్యత ఉంది. కేవలం వారి నియోజకవర్గాలకు సంబంధించిన అంశాలను మాత్రమే సభలో మాట్లాడొద్దు. ఎంపీలు యావత్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారనే విషయాన్ని మరిచిపోకండి. రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించొద్దు. దేశ ప్రతిష్టకు భంగా కలిగించే అంశాలు, సమగ్రతను నష్టం చేకూర్చే విషయాలపై జనసేన గళాన్ని పార్లమెంటు వేదికగా దేశం మొత్తానికి తెలిసేలా మాట్లాడండి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో జరిగే జాతి ప్రాధాన్య అంశాల పట్ల పార్టీ గళాన్ని ప్రజలకు వినిపించాలి. రాజ్యాంగ విలువలను కాపాడాలి. దీనికి ముగ్గురు ఎంపీలు బాధ్యతగా తీసుకోవాలి. దేశ సంక్షేమానికి విఘాతం కలిగించే ప్రతి అంశంపైనా స్పందించాలి. కేవలం గిరి గీసుకొని నియోజకవర్గ సమస్యలనే ప్రస్తావించి ఆగిపోవద్దు. దేశ ప్రయోజనాలే తొలి ప్రాధాన్యం కావాలి.

జెన్ జీ తరానికి దేశభక్తితో కూడిన విలువలను అందించాలి. అది మన బాధ్యత. ప్రాథమిక హక్కులు, విధులు వారికి తెలియజెప్పాలి. వచ్చే తరానికి నిజాయతీతో కూడిన రాజకీయాలు, నీతివంతమైన పాలన అంటే ఎలా ఉంటుందో జనసేన పార్టీ చూపిస్తుంది. వచ్చే తరాలు ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగితేనే దేశ గతి మరో దశకు వెళుతుంది. దేశానికి బలమైన పునాదులు వేయడంతో పార్టీ స్ఫూర్తివంతంగా పనిచేస్తుంది" అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, వల్లభనేని బాలశౌరి, తంగెళ్ళ ఉదయ్ నివాస్, లింగమనేని రమేశ్, ఎమ్మెల్సీలు నాగబాబు, పిడుగు హరిప్రసాద్, జయమంగళ వెంకట రమణ, పార్టీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య నాయకులు, తెలంగాణ, కేరళం, కర్నాటక రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మెడలు వంచుతామంటారు.. ఇక్కడికొచ్చి సైలెంట్ అవుతారు: పవన్ చురకలు

కల్యాణ్ మాట్లాడుతూ, అధికారం కోసం తాను పార్టీ పెట్టలేదని, దేశ సమగ్రతను కాపాడటమే జనసేన ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ పన్నెండేళ్లలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని పవన్ గుర్తుచేశారు. కొన్ని పార్టీలు కేవలం తమ మనుగడ కోసం దేశ సమగ్రతను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు. దేశ స్ఫూర్తిని ప్రతి తరం ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏర్పాటుపై తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు. తాను తెలంగాణ ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కాంగ్రెస్ పార్టీ ఏపీని విభజించిన తీరుపైనే ఆనాడు ఆవేదన వ్యక్తం చేశానని వివరించారు.

విభజన జరిగిన తీరు రెండు రాష్ట్రాల మధ్య అసంతృప్తిని, అశాంతిని మిగిల్చిందని, ఆస్తుల పంపకాల వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని పవన్ వ్యాఖ్యానించారు. "ఢిల్లీకి వచ్చి మెడలు వంచుతామని మాట్లాడే నాయకులు ఇక్కడికి రాగానే మౌనంగా ఉండిపోతారు" అని ఆయన అన్నారు. దేశ రక్షణకు, భద్రతకు ఢిల్లీ ప్రధాన కేంద్రమని, భారత రాజ్యాంగం పుట్టిన చోటు కాబట్టే జాతీయ సమగ్రతపై మాట్లాడేందుకు ఈ వేదికను ఎంచుకున్నట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# సతీసమేతంగా రుద్రాభిషేకంలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్...

జరిపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి, శ్రేయస్సు, ప్రజా సంక్షేమం కోసం పరమశివుడి ఆశీస్సులు కోరుతూ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు.

రుద్రాభిషేకం అనంతరం లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక హారతి కార్యక్రమంలో పాల్గొని, వేద పండితుల నుంచి ఆశీర్వచనం స్వీకరించారు. రాష్ట్ర ప్రజల మేలు కోరుతూ మంత్రి దంపతులు ఈ పూజలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రుద్రాభిషేకం ఫొటోలను పంచుకున్నారు.

# దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు.. కిషన్‌రెడ్డిపై మోదీ ప్రశంసలు

ఢిల్లీ

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు.. ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం

రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు గూగుల్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరువురు నేతలు ప్రాథమిక అంగీకారానికి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ మరియు డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని గూగుల్ ప్రతినిధులకు సీఎం విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగానికి, 'సంజీవని' ప్రాజెక్టు అమలుకు సాంకేతిక భాగస్వామ్యం కావాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్ర యువతకు ఏఐ, క్లౌడ్ టెక్నాలజీ రంగాలలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రతిపాదించారు.

తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి లాజిస్టిక్స్ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయి, రాష్ట్రంలో సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరరేఖ, పోర్టులు మరియు మెరుగైన కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను వివరిస్తూ పెట్టుబడులకు ఆహ్వానించారు. మరోవైపు, యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తోనూ సమావేశమైన సీఎం, రాష్ట్రంలో 'యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు చొరవ చూపారు. పట్టణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కీలక సమావేశాల్లో ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాయణ మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం.. విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం

తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు.

విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు.

"అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.

# రాయలసీమ రైతు అద్భుతం... అనంతపురం గడ్డపై ఎర్రెర్రని జ్యూసీ ఆపిల్ సాగు!

అనంతపురం జిల్లాలో యాపిల్స్ పండించిన రైతు రమణారెడ్డి

ఇజ్రాయెల్ టెక్నాలజీతో వేడిని తట్టుకునే రకం సాగు

ఎకరాకు రూ. 4 నుంచి 7 లక్షల ఆదాయానికి అవకాశం

రైతు ప్రయోగంపై ప్రభుత్వం, అధికారులు ప్రశంసలు

రాయలసీమ రైతులకు కొత్త ఆశలు చూపిస్తున్న ప్రయోగం

సాధారణంగా కాశ్మీర్, సిమ్లా వంటి చల్లటి ప్రాంతాల్లో పండే యాపిల్స్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం

# యంగ్ సెన్సేషన్ అనిరుధ్ నుంచి కొత్త ప్రయోగం.. 'అరవింద్'తో ఇండిపెండెంట్ మ్యూజిక్‌కు శ్రీకారం



సంగీత దర్శకుడిగా ఎన్నో బ్లాక్‌బస్టర్ పాటలు అందించిన యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఇప్పుడు మరో కొత్త అడుగు వేశారు. సినిమాలకే పరిమితం కాకుండా స్వతంత్ర సంగీత ప్రపంచంలో తన ముద్ర వేయాలనే లక్ష్యంతో 'అల్బుకర్కీ రికార్డ్స్' పేరిట సొంత మ్యూజిక్ లేబుల్‌ను ప్రారంభించారు. యూనివర్సల్ మ్యూజిక్ ఇండియాతో కలిసి రూపొందించిన తొలి పాట 'అరవింద్'ను విడుదల చేశారు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈ పాట ప్రస్తుతం సంగీత ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది.

2012లో విడుదలైన 'వై దిస్ కొలవెరి డీ'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అనిరుధ్.. ఆ తర్వాత దక్షిణాదిలో వరుస బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సంగీతం అందించారు. 'విక్రమ్', 'లియో', 'జైలర్', 'దేవర' వంటి చిత్రాలతో తన స్థాయిని పెంచుకున్నారు. 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోనూ విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఇండిపెండెంట్ మ్యూజిక్ రంగంలోకి అడుగుపెట్టి మరో కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారు.

'అరవింద్' పాటలో ఒక యువ సంగీతకారుడి పోరాటాన్ని చూపించారు. సంగీతంపై అపారమైన ప్రేమ ఉన్నా అవకాశాలు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొనే కళాకారుడి కథ ఇది. డిజిటల్ యుగంలో పాటలను విడుదల చేయడం సులభమైనా, స్వతంత్ర కళాకారుడిగా గుర్తింపు సంపాదించడం ఎంత కష్టమో ఈ పాట ద్వారా చూపించే ప్రయత్నం చేశారు. ఒకరోజు తన ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుందనే నమ్మకంతో ముందుకు సాగే యువకుడి భావోద్వేగ ప్రయాణమే 'అరవింద్'.

ఈ పాట గురించి అనిరుధ్ మాట్లాడుతూ.. "అరవింద్ ప్రతి ఒక్కరిలో ఉండే వ్యక్తిత్వం. మన ప్రతిభను నిరూపించుకునేందుకు అవకాశం కోసం ఎదురుచూసే కళాకారుడి కథ ఇది. నేటి పోటీ ప్రపంచంలో ఒక ఇండిపెండెంట్ ఆర్టిస్ట్ ఎదుర్కొనే సవాళ్లను ఇందులో చూపించాం" అని తెలిపారు. ఈ పాట తనకు వ్యక్తిగతంగా కూడా చాలా దగ్గరగా ఉంటుందని చెప్పారు. కెరీర్ ప్రారంభంలో తాను కూడా ఇలాంటి పరిస్థితులనే ఎదుర్కొన్నానని గుర్తు చేశారు. యువ కళాకారులకు ఈ పాట ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్బుకర్కీ రికార్డ్స్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని స్వతంత్ర సంగీత ప్రాజెక్టులు, కొత్త తరహా కాన్సెప్ట్ ఆల్బమ్‌లు తీసుకురావాలని అనిరుధ్ భావిస్తున్నారు.

# సూపర్ ఓవర్‌లో భారత్-ఏ ఓటమి... ఉత్కంఠ పోరులో శ్రీలంక-ఏ థ్రిల్లింగ్ విక్టరీ



త్రైపాక్షిక సిరీస్‌లో భారత్-ఏపై శ్రీలంక-ఏ విజయం
స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ కు చేరిన మ్యాచ్
సూపర్ ఓవర్ లో శ్రీలంకది పైచేయి
పిచ్‌పై పరుగెత్తినందుకు భారత్‌కు 10 పరుగుల పెనాల్టీ
ఫైనల్ చేరాలంటే ఆఫ్ఘనిస్థాన్‌పై తప్పక గెలవాల్సిన పరిస్థితి

శ్రీలంక-ఏతో జరిగిన ఉత్కంఠభరిత వన్డే మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమి పాలైంది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కంటే ఎక్కువగా అంపైర్ల వివాదాస్పద నిర్ణయాలు, ఇరుజట్ల ఆటగాళ్ల మధ్య చోటుచేసుకున్న తీవ్ర వాగ్వాదాలు, ఉద్రిక్తతలు చర్చనీయాంశంగా మారాయి. దంబుల్లా వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్-ఏ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక-ఏ కూడా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి సరిగ్గా 265 పరుగులు చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది.

దీంతో ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించారు. సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక-ఏ 16 పరుగులు చేయగా, భారత జట్టు 9 పరుగులు మాత్రమే చేసి 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. శ్రీలంక బౌలర్ కుగతాస్ మతులన్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టుకు విజయాన్ని అందించాడు.

అంతకుముందు, భారత జట్టు ఒక దశలో 143 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ సమయంలో సూర్యాన్ష్ షెడ్గే (72), విప్రజ్ నిగమ్ (51) ఎనిమిదో వికెట్‌కు 104 పరుగులు జోడించి జట్టును ఆదుకున్నారు. అయితే, నిగమ్ రెండుసార్లు పిచ్‌పై పరుగెత్తినందుకు అంపైర్లు భారత్‌కు 10 పరుగుల పెనాల్టీ విధించడం జట్టుకు నష్టం చేకూర్చింది. శ్రీలంక ఛేదనలో సదీర సమరవిక్రమ (93) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా రెండో ఓటమి. ఫైనల్ చేరాలంటే బుధవారం ఆఫ్ఘనిస్థాన్-ఏతో జరిగే మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంది.

# ఏడీఐపీ పథకం కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ





నంద్యాల – ,(కింగ్ )

నంద్యాల పట్టణంలోని టేక్కే వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సోమవారం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఏడీఐపీ పథకం కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నారాయణస్వామి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ ల, ఉమ్మడి కర్నూలు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాతిమా, నంద్యాల ఆర్ డి ఓ చల్లా. విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి. శేషన్న, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి. విశ్వనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్. రవికృష్ణ ల చేతుల మీదుగా దివ్యాంగుల అవసరాలకు అనుగుణంగా వీల్చైర్లు, ట్రైసైకిళ్లు, బ్యాటరీ సైకిళ్ళు, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, తదితర సహాయక పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

నంద్యాల జిల్లా కేంద్రంలో ఎంపీ నిధులతో, జిల్లా కలెక్టర్ సహకారంతో దివ్యాంగుల కమ్యూనిటీ నూతన హాల్ నిర్మాణం చేస్తానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తనకు వికలాంగులు ఫోన్ చేయాలనీ, మీ సమస్యకు తాను పరిష్కారం చూపుతానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు, టీడీపీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధసి కురువ ఎల్లాప్ప, నంద్యాల జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, డివిజన్ వికలాంగుల సంఘం అధ్యక్షులు ఎం పి వి రమణయ్య, నాయకులు డి పి మస్తాన్, తదితర వికలాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా స్థాయి సమావేశం






నంద్యాల ,(కింగ్ )

ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ బి ఎస్ ఎస్ రామరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది అందులో ముఖ్యంగా నంద్యాల లోని నగరడోన సుధీర్ అనే వ్యక్తి కొద్దిరోజుల క్రితం నంద్యాల లో నిర్వహించిన ఒక సమావేశం లో రామరాజు గారిని తొలగిస్తూ మరొక వ్యక్తిని నియమించారు అని ప్రకటించడం జరిగింది. ఆ నియామకానికి చెల్లుబాటు లేదు అని రాష్ట్ర కమిటీ ఇచ్చిన సందేశం ద్వారా ఈ సమావేశంలో రామరాజు ప్రస్తుత మా జిల్లా అధ్యక్షులుగా తీర్మానం చేయడం జరిగింది. మరియు సమాఖ్య లో చాలా మంది దగ్గర వ్యక్తిగత అవసరాల నిమిత్తం డబ్బులు వసూలు చేస్తున్నారని అది అతని వ్యక్తిగతం అని దానికి సమాఖ్య బాధ్యత వహించదని తీర్మానం చేయడం జరిగింది తదనంతరం కొందరు నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులకు నియామక పత్రాలు నంద్యాల జిల్లా అధ్య క్షుడు రామరాజు,మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వసుంధర దేవి, నంద్యాల జిల్లా అర్బన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పురోహిత, ఉపాధక్షుడు సాయికిరణ్ శర్మ, నంద్యాల జిల్లా సంయుక్త కార్యదర్శి గోపాల కృష్ణ,సంయుక్త కార్యదర్శి పుల్లయ్యశర్మ, యువజన కార్యదర్శి వినోద్ కుమార్ ,నంద్యాల జిల్లా సంయుక్త కార్యదర్శి ధనంజయ శర్మ, యువజన విభాగం శివరాం శర్మ,మీడియా కన్వీనర్ గా నర్సింహా మూర్తి, కి అందచేయటం జరిగింది.. ఈ కార్యక్రమంలో యడవల్లి విశ్వనాథ్,కరణం, నవీన్,సుబ్బారావు,బాలగంగాధర శాస్త్రి,గుండంపాటి రఘు,సుధీంద్ర ఆచార్యులు, శైలజ మరియు 40మంది బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొనటం జరిగింది.

# దేవాలయ మాన్యం భూములకు కౌలు వేలం పాటలు.



రుద్రవరం.,(కింగ్ )

మండల కేంద్రమైన రుద్రవరంలో శ్రీ భాస్కర నందీశ్వర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ దొర్వి నరసింహ స్వామి దేవస్థానముల మాన్యం భూములకు కౌలుకు బహిరంగ వేలం పాటలు సోమవారం నిర్వహించారు. ఆళ్లగడ్డ గ్రూపు దేవస్థానముల -1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాయి జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఇన్స్పెక్టర్ కార్తీక్ సమక్షంలో వేలంపాటలు నిర్వహించగా రైతులు డిపాజిట్లు చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. గ్రామంలో వెలసిన శ్రీ భాస్కర నందీశ్వర స్వామి దేవస్థానమునకు చెందిన 9.86 ఎకరాలు, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానమునకు చెందిన 25.19 ఎకరాలు, గ్రామ సమీపాన అటవీ ప్రాంత సమీపంలో వెలసిన శ్రీ దొర్వి నరసింహ స్వామి దేవస్థానమునకు చెందిన 1. 74 ఎకరాలు కలుపుకొని మొత్తం 36.79 ఎకరాలకు వేలంపాటలు నిర్వహించగా రూ 6 లక్షల 4 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో వచ్చిన ఆదాయాన్ని మూడు దేవాలయాల అభివృద్ధితో పాటు పూజా కార్యక్రమాలకు ఆలయ నిర్వహణ సిబ్బందికి జీతాలకు ఖర్చు చేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈ వేలం పాటలలో టిడిపి మండల కన్వీనర్ సీనియర్ నాయకుడు ఎల్వి రంగనాయకుల శెట్టి, టిడిపి నాయకులు అల్లడి చంద్రశేఖర్, ఏరువ కృష్ణమూర్తి, దేవదాయ శాఖ సిబ్బంది, రైతులు, పోలీసులు పాల్గొన్నారు.

# పేలిన ఆర్టీసీ బస్సు టైర్ తప్పిన ప్రమాదం.




రుద్రవరం. ,(కింగ్ )

మండలంలోని చిన్నకంబలూరు మెట్ట సమీపంలో ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు టైర్ పేలడంతో బస్సు డ్రైవర్ చాకచక్యగా బస్సును ఆపడంతో ప్రమాదం తప్పింది. నంద్యాల ఆర్టీసీ డిపో నుంచి పల్లె వెలుగు బస్సు సిరివెళ్ల మీదుగారుద్రవరం వస్తుండగా చిన్న కంబలూరు మెట్టసమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బస్సు ఆగిపోవడంతో మరో బస్సులో ప్రయాణికులు ఎక్కి గమ్యం చేరుకున్నారు.

# సత్యసాయి డ్రింకింగ్ వాటర్ కార్మికులు సమ్మె
## జీతాలు లేక ఆందోళన బాట పట్టిన కార్మికులు

గోకవరం ,(కింగ్ )

తూర్పుగోదావరి జిల్లాలో సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బంది సోమవారం నుండి సమ్మె ప్రారంభించారు. గత ఏడు నెలలుగా జీతాలు పీఎఫ్, ఈఎస్ఐ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాత కాంట్రాక్టర్ బకాయి జీతాలు చెల్లించకుండా వెళ్లిపోయి, కొత్త కాంట్రాక్టర్ కూడా నిర్వహణ నిధులు విడుదల చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని ఆరోపించారు. మెయింటెనెన్స్ పనులు నిలిచిపోవడంతో పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిచిపోతుందని ఈ ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. వీరి నిర్లక్ష్యానికి సక్రమంగా తాగునీరు ప్రజలకు అందించలేకపోతున్నామని సిబ్బంది తెలిపారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని, అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని ఉద్యోగులు వాపోయారు. ప్రస్తుతం అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొనడంతో సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు.

బకాయి జీతాలను వెంటనే చెల్లించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ




గోకవరంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందించారు. వెంటనే ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు మా సమస్యలను పరిష్కరించాలని మాకు జీతాలు ఇప్పించాలని వాటర్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మా సమస్యలు పరిస్కరించకపోతే రానున్న రోజుల్లో ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. జీతాలు లేక పస్తులు ఉంటున్న కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పంచాయతీ రాజు శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్పందించి మా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ప్రతినెల సక్రమంగా జీతాలు ఇచ్చే విధంగా, మోటర్లు, పైప్ లైన్, మెయింటినెన్స్ సక్రమంగా జరిగి సత్యసాయి మంచినీరు సరఫరా ద్వారా త్రాగునీరు ప్రజలకు అందేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ సమ్మె కారణంగా మూడు నియోజకవర్గాలలో ఐదు మండలాలలో 90 గ్రామాలకు సత్యసాయి తాగునీరు అంతరాయం ఏర్పడుతుందని సత్యసాయి కార్మికులు తెలియజేశారు.

# భోగాపురం భూముల వ్యవహారంపై
## సమగ్ర విచారణ జరపాలి: డాక్టర్ జాన్ మాస్కు

విశాఖలోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న దళిత జేపీసీ, నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జాన్ మాస్కు.

డి-పట్టా, అసైన్డ్ భూముల్లో భారీ అక్రమాలపై దళిత జేపీసీ ఆందోళన

భోగాపురం భూ కుంభకోణాలపై ప్రత్యేక దర్యాప్తు కోరిన నేషనల్ క్రిస్టియన్ బోర్డ్

రియల్ ఎస్టేట్ లావాదేవీలపై నిష్పక్షపాత విచారణకు డిమాండ్

విశాఖపట్నం,

భోగాపురం పరిసర ప్రాంతాల్లో డి–పట్టా, అసైన్డ్, ప్రభుత్వ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని దళిత జేఏసీ, నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జాన్ మాస్కు డిమాండ్ చేశారు.

విశాఖపట్నంలోని దాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ప్రాంతంలో డి–పట్టా భూములు, అసైన్డ్ భూములు, ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న ఆరోపణలు, అక్రమాలు, కుంభకోణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో డి–పట్టా, అసైన్డ్, ప్రభుత్వ భూములకు సంబంధించి భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు గత కొంతకాలంగా ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు.హైదరాబాద్‌కు చెందిన సూర్రెడ్డి త్రిలోక్ 2009లోనే భోగాపురం ప్రాంతానికి వచ్చి రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు ప్రారంభించి, స్థానికంగా పెద్ద ఎత్తున భూములను సేకరించినట్లు వస్తున్న ఆరోపణలపై నిష్పక్షపాతంగా ప్రత్యేక విచారణ జరపాలని డాక్టర్ జాన్ మాస్కు డిమాండ్ చేశారు.భూముల




కొనుగోలు, అమ్మకాలు, పట్టాల జారీ, ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ల మంజూరులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలను పూర్తిస్థాయిలో విచారించి, నిజానిజాలు ప్రజలకు వెల్లడించాలని ఆయన కోరారు. భూముల వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# సౌత్ జోన్ ఛాంపియన్షిప్ పోటీల్లో
## సత్తా సాటిన మల్లికార్జున రావు.

సాలూరు,(కింగ్ )

హైదరాబాద్ కొంపల్లిలో ఈ నెల 13 నుంచి మూడురోజులపాటు కొనసాగిన సౌత్ జోన్ ఛాంపియన్షిప్ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకి చెందిన మల్లికార్జునరావు సత్తా చాటారు. 50+ సింగిల్స్, డబుల్స్ విభాగంలో మల్లికార్జునరావు సిల్వర్ మెడల్స్ సాధించారు. కర్ణాటక,కేరళ,తమిళనాడు,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సౌత్ జోన్ పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు. మల్లికార్జునరావు సింగిల్స్ మరియు డబుల్స్ విభాగంలో ఉత్తమ ప్రదర్శనతో ఫైనల్స్ కి చేరుకొని ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలంగాణ పికిల్ బాల్ అసోసియేషన్ , తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఘనంగా కొనసాగాయి. విజేతలకు తెలంగాణ పికిల్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జగన్ మెడల్స్ ,సర్టిఫికెట్స్ అందజేశారు. 50+ సింగిల్స్ , డబుల్స్ విభాగంలో సిల్వర్ మెడల్స్ సాధించిన మల్లికార్జునరావు కేరళలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలు అక్టోబర్ లో జరగనున్నాయి.




ఈ నెల 6న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పికిల్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్స్, సౌత్ జోన్ పోటీల్లో డబుల్స్, సింగిల్స్ విభాగాల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన మల్లికార్జునరావుకు రాష్ట్రానికి చెందిన పికిల్ బాల్ క్రీడాకారులు, క్రీడాసంఘాల ప్రతినిధులు,మాజీ మంత్రివర్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అభినందనలు తెలిపారు. త్వరలో కేరళలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని వినతి

కాకినాడ ,(కింగ్ )

కాకినాడ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరంలో ప్రయివేటు పాఠశాలలలో చదువుకునే 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ కార్యవర్గం కోరింది. ఈమేరకు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కి కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మోహన్ సీనియర్ జర్నలిస్ట్ అంజిబాబు,కార్యవర్గ సభ్యులు ఆకెళ్ళ శ్రీనివాస్,గుండు శ్రీను వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వార్తా సేకరణలో ఉండే జర్నలిస్టులకు వారికి జీతాలు తక్కువ ఉండడంతో పిల్లలకు ఫీజు రాయితీ వచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు.గతంలో కూడా జర్నలిస్టులకు గత కలెక్టర్లు ఈ సదుపాయం కల్పించారని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బాబ్జి,సతీష్,నారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు



# విద్యతోనే విద్యార్థుల జీవితాల్లో వికాసం....
## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు

గోకవరం,(కింగ్ )

విద్యార్థులు భవిష్యత్తు బాగుండాలంటే విద్యే ప్రధానమని అప్పుడే పిల్లల జీవితాలు వికసిస్తాయని రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు అన్నారు. సోమవారం కృష్ణునిపాలెం ఎంపీపీయుపి స్కూల్ నందు విద్యార్థులకు కన్నబాబు చేతుల మీదుగా పుస్తకాలు,బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్కూల్ తెరిచిన మొదటి రోజునే పుస్తకాలు బట్టలు పంపిణీ చేయడం గొప్ప విషయమని కన్నబాబు అన్నారు. విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకోవాలని, చదువు మన దగ్గర ఉ ంటే విలువలతో పాటు సంపద చేకూరుతుందని విద్యార్థులకు కన్నబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిమ్మరాజు దొర, ప్రధానోపాధ్యాయులు అబ్బులు,ప్రేమ్ కుమార్, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అమర వెంకటరామయ్య దొర, వైస్ చైర్మన్ మిరప సీత , మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దిబ్బ శ్రీను, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మేడిరాజు, గ్రామ పార్టీ సెక్రెటరీ తలాటి శివ బాబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై
## అవగాహన కల్పించిన ఎస్సై.అర్జున్.

సాలూరు,(కింగ్ )

సోమవారం నాడు పాచిపెంట జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళా చట్టాలు, బాల్య వివాహాలు తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్సై అర్జున్ స్థానిక విలేకరులకు తెలిపారు. విద్యార్థులు స్వచ్ఛందంగా బాల్యవివాహాలను వ్యతిరేకించాలని తెలియజేశాము. బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యల పైన వారికి వివరించాము. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు పైన అవగాహన కల్పించాము.మైనర్ విద్యార్థులు డ్రైవింగ్ చేయవద్దని సూచించాము ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో గిరిజన
## యువకుడు మృతి.

సాలూరు,(కింగ్ )

.పాచిపెంట మండలం గుమ్మడిగుడ్డి వలస గ్రామానికి చెందిన పేటూరి సింహాచలం (27) అనే యువకుడు అదే గ్రామంలో అనగా సోమవారం సాయంత్రం తన ఇంటి నుండి పశువుల సాలకు లాగిన విద్యుత్ బల్బ్ పనిచేయడం లేదని చూస్తుండగా విద్యుత్ షాక్ గురైయ్యాడు. కుటుంబ సభ్యులు యువకుడిని సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్య సిబ్బంది ధ్రువీకరించారు. మృతుడి సోదరుడు లక్ష్మణరావు ఫిర్యాదు మేరకు పాచిపెంట ఎస్సై ఎల్ అర్జున్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన వాడు కాబట్టి మృతుడికి అన్ని విధాల ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు ఈ సందర్భంగా తెలిపారు

.



## శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారు పండుగ మహోత్సవంలో పాల్గొన్న- కె.కె రాజు

విశాఖపట్నం,(కింగ్ )

.విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వార్డు సీతంపేటలో శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారు పండుగ మహోత్సవం జరిగింది. ఈపండుగ మహోత్సవంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో 25వార్డు అధ్యక్షులు ముువ్వల పోలారావు,పోతుబంతి హరికృష్ణ,ముువ్వల సంతోష్,బోగవల్లి గోవింద్,యం.సునీల్,సనపల రవీంద్ర బ.్ంత్ , సాన బోంంన నురేష్, నూక రాజు, బొవ్మాలి రవి,అప్పలరాజు,నాగు తదితరులు పాల్గొన్నారు.



## యర్రవరం గ్రామంలో పరదేశమ్మ అమ్మవారి భారీ పండుగ మహోత్సవం

అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం ,(కింగ్ )

అచ్యుతాపురం మండలం, యర్రవరం గ్రామంలో కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం 16-06-2026, మంగళవారం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. భక్తుల కోసం ఎన్నడూ లేని విధంగా భారీ మందుగుండు కార్యక్రమం, ప్రేక్షకులను ఆకట్టుకునే నేల వేషాలు, వైభవంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి పారవశ్యాన్ని కలిగించే కాలికా మాత వేషాలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి.



పండుగ మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ పెద్దలు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ మహోత్సవానికి సమీప గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారి పండగ మహోత్సవం

### అమ్మవారి ఊరేగింపు లో పాల్గొన్న ప్రభుత్వ విప్ గణబాబు

విశాఖపట్నం,(కింగ్ )

శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారి పండగ మహోత్సవం సందర్భంగా ఈ రోజు అమ్మవారి సారె , పతిమాల తో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ మొదకొండమ్మ అమ్మవారి ఆలయం ఇందిరానగర్ , నుండి శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక ఆలయం వరకు వివిధ సంకృతిక కార్యక్రమతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.అమ్మవారి ఊరేగింపు లో ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొని అమ్మవారి ప్రతిమలు మోయడం జరిగింది. మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి సారెను మోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , కూటమి నాయకులు మొదలగున్నవారు పాల్గొన్నారు.




## హోంమంత్రి అనితపై గుడివాడ అమర్ నాథ్ వ్యాఖ్యలు సరికాదు

### గుడివాడ అమర్ నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం,(కింగ్ )

హోంమంత్రి అనితపై గుడివాడ అమర్ నాథ్ వ్యాఖ్యలు సరికాదు - గుడివాడ అమర్ నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి - మహిళా మంత్రిని లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత దూషణలకు దిగుతారా? - మహిళా సాధికారతపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదు - గుడివాడ అమర్ నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి - గొడ్డలి పార్టీ నేతల మాటల్లో మహిళల పట్ల గౌరవం, బాధ్యత పూర్తిగా లోపించాయి : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు




## రూ.2.27 కోట్లతో అభివృద్ధి పనులు

విశాఖపట్నం,(కింగ్ )

జీవీఎంసీ 98 వార్డులో రూ. 2.77 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు అడవివరం కాపుదిబ్బ వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రి అప్పన్న దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తారని.. రూ. 1.25 కోట్లతో తొలిపావంచ వద్ద అభివృద్ధి, సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. అలాగే వార్డు కార్యాలయం, రోడ్లు, డ్రెయిన్ల కోసం మరో రూ. 1.50 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలో మధురవాడ జోన్ లో మౌలిక వసతులు కల్పన కోసం రూ. 200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించామని వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, బూర్ల కనకారావు, అవినాష్, రాజు, సూరిబాబు, ముగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్య పాఠశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి.సిపిఎం.

సాలూరు,(కింగ్ )

పాచిపెంట మండలం గురువు నాయుడుపేట వద్ద 2019లో ప్రారంభించిన ఏకలవ్య పాఠశాలను నేటికీ పూర్తి చేయకపోవడం గిరిజన విద్య పట్ల గిరిజనుల పట్ల పాలకులు చులకన భావం మానుకోవాలని సిపిఎం నాయకులు దిసరి వసంతరావు సుర్రు రామారావు కోరాడ ఈశ్వరరావు ప్రభుత్వానికి తెలిపారు. ఈ సందర్భంగా గురునాయుడుపేట వద్ద ఏకలవ్య పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2019లో ఎంతో ప్రాధాన్యత కలిగినటువంటి ఏకలవ్య పాఠశాల రెండు సంవత్సరాల్లో పూర్తవుద్దని ఎన్నో ఆశలు పెట్టుకున్న గిరిజనులు విద్యార్థులు భవిష్యత్తు బాగుంటుందని అనుకున్నారని కానీ నేటికీ ఆ భవనాలను పూర్తి చేయకపోవడం చాలిచాలని గదుల వద్ద సరాయివలస వద్ద ఏకలవ్య ఆశ్రమ పాఠశాలను నడుపుతున్నారని అన్నారు 480 మంది ఉండాల్సిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు భవనం లేక ఇరుకు గదుల్లో 250 మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారని గుమ్మలక్ష్మీపురం 120 మందిని



తరలించడం జరిగిందని అలాగే మొక్కు మండలం అనసభద్ర వద్ద 150 మంది విద్యార్థులను పంపించడం జరిగిందని ఇది ఏకలవ్య ఆశ్రమ పాఠశాల విద్యార్థుల పరిస్థితిని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర మంత్రివర్యులు సంధ్యారాణి గారు స్పందించి వెంటనే పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు గిరిజన విద్యార్థులు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్ని ఆశ్రమం పాఠశాలలో ఏఎన్ఎం లను నియమించాలని ఈ సందర్భంగా తెలిపారు ఏకలవ్య భవనాన్ని పూర్తి చేయకపోతే ఆందోళన చేస్తామని తెలిపారు.

## నియోజకవర్గం నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం...

### విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ప్రశంసనీయం...

### ట్రిపుల్ ఐటీ లకు ఎంపికైన విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

రావులపాలెం ,(కింగ్ )

కొత్తపేట నియోజకవర్గం నుంచి 39 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పరిచారు. విద్యార్థులను అభినందించి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. 100 రోజుల ప్రణాళిక వారి విజయానికి ఏ విధంగా కారణమైందో, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు మొదలైనవి ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగారు.విద్యార్థులు మాట్లాడుతూ గతంలో కన్నా భోజనం బాగుందని, తమకు ఇచ్చిన విద్యార్థి మిత్ర కిట్లు బాగున్నాయని చెప్పి సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో ప్రస్ఫుటంగా చిన్నారుల ఉ



జ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం అపూర్వమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థులు మరింతమంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలన్నారు. ట్రిపుల్ ఐటీ లో చదువుకున్నవారందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొత్తపేట మండలం నుంచి 15 మంది, రావులపాలెం మండలం నుంచి 5గురు, ఆత్రేయపురం మండలం నుంచి 11 మంది, ఆలమూరు నుంచి 8 మంది మొత్తం నియోజకవర్గ నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు తమ కృషిని మరింతగా కొనసాగించి భవిష్యత్తులో ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. తాను ఇప్పటికే నాలుగో సారి శాసనసభ్యునిగా పనిచేస్తున్నానని, మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు అప్పట్లో పాఠశాలలు, హాస్టళ్ల భవనాలు కూడా సరిగా లేని పరిస్థితి ఉండేదని, 1995లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పాఠశాలలు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారన్నారు. కౌన్సిలింగ్ విధానంలో మార్పులు తెచ్చారన్నారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆ విధంగా విద్యావ్యవస్థ ముందడుగు వేసిందన్నారు. మరలా ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరించిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, నాణ్యమైన బోధనను అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 రోజుల ప్రణాళిక అద్భుతాలు సృష్టించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరచాల్సిన అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఆయా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చూస్తానని వారితో అన్నారు.

# అభివృద్ధితో విమర్శలకు చెక్ పెడదాం..

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళదాం..**

**2029 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా పనిచేద్దాం..**

**చిత్తూరు పార్లమెంటు పరిధిలో సంక్షేమ విజయోత్సవ సభలను జయప్రదం చేద్దాం..**

**కూటమి నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చిన..**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్..**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తశుద్ధితో కృషి చేసారు..**

**కాబట్టే చిత్తూరు నియోజకవర్గాన్ని టాప్ 10లో నిలపగలిగారు..**

**చిత్తూరు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన చిత్తూరు ఎంపీ**








చిత్తూరు ,(కింగ్ )

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగితే, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సమర్ధంగా వంతంగా తిప్పికొట్టవచ్చునని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. అదే సమయంలో స్థానిక సంస్థాగత ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా మనం సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కూటమి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల ప్రజాపాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న నేపథ్యంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" విజయోత్సవ సభను సోమవారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సంక్షేమ విజయోత్సవ సభల నిర్వహణకు సంబంధించి,, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు షణ్ముగం రెడ్డి, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత,
జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి,టిడిపి, బిజేపి, జనసేన పార్టీ ముఖ్య నేతల సంయుక్త ఆధ్వర్యంలో సమీక్షించారు.ముందుగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ మహోన్నత వ్యక్తి సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం చిత్తూరు నియోజకవర్గాన్ని టాప్ 10లో నిలబెట్టిన చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కృషిని ఎంపీ దగ్గుమళ్ళ,కూటమి నాయకులు, కార్యకర్తలు కొనియాడారు.గడిచిన రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు మాట్లాడారు. తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, దీపం 2.0, స్త్రీ శక్తి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం లబ్ధిదారులు వారు పొందిన లబ్ధిని వివరించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలనను కొనియాడారు.చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ...రెండేళ్ల కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఫలితంగా రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలన్నారు. సంక్షేమ పథకాలను ఎవరు అమలు చేస్తున్నారు? ఎలా లబ్ధి జరుగుతోందో లబ్ధిదారులకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనలు, సమర్ధవంతమైన పాలనలో రాష్ట్రానికి భారీగా కంపెనీలు పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నాయని, తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లభిస్తుంది అన్నారు. చిత్తూరు నగర అభివృద్ధికి, రోడ్ల విస్తరణ కోసం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయంతో చిత్తూరు నియోజకవర్గాన్ని టాప్ 10లో నిలబెట్టిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సమర్ధవంతమైన నాయకత్వానికి నిదర్శనంగా నిలిచారని ఎంపీ ప్రశంసించారు

చేసిన అభివృద్ధిని చూపించి.. ఓట్లు అడుగుదాం.

స్థానిక సంస్థల ఎన్నికలకు కలిసికట్టుగా సిద్ధమవుదాం..

వైసీపీలా భయపెట్టి, బెదిరించి.. మోసం చేసి సీట్లు లాక్కోం...

అందరి సహకారంతోనే చిత్తూరు సమగ్రాభివృద్ధి...

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ఘనంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వం విజయోత్సవ సభ..

ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు...

జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి

గతంలో ఎన్నడూ లేనంతగా చిత్తూరును అభివృద్ధి చేశాం. పార్టీలకతీతంగా పథకాలను అందించాం.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ... అభివృద్ధిని వేగవంతం చేస్తూ ప్రజలకు సురక్షితమైన పాలన అందిస్తోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు.గత వైకాపా పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో.. 94 శాతం మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లను పంపిణీ చేస్తుందన్నారు. చదువు కొనే ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నారని, రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరిగిందని, మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని, దీపం 2.0 మూడు సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం , మంత్రి నారా లోకేష్, ఇతర మంత్రులు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు సహకారంతో చిత్తూరులో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా ఆరు ప్రధాన రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. రోడ్ల అభివృద్ధిలో ప్రజల సహకారం మరువలేనిదన్నారు. ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన 48 గంటల్లో రాష్ట్రంలోనే మొదటిసారిగా చిత్తూరులో అన్నా క్యాంటీన్ ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో రూ.4 కోట్లు ప్రజలకు సాయం చేసినట్లు చెప్పారు. చిత్తూరులో అభివృద్ధి ఏది అని అడిగే వారికి ఒక్కటే సమాధానం చెబుతున్నామని.. వేసిన రోడ్లు, చేసిన అభివృద్ధి కనిపిస్తున్నాయని.. ప్రారంభించిన శిలాఫలకాలు ఉన్నాయన్నారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని, అన్ని సౌకర్యాలతో టిడ్కో గృహాల అందించామని, చీకటి మయంగా ఉండే సంతపేట, పుత్తూరు రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సంతపేటలో నీటి సమస్య పరిష్కారానికి ఎన్టీఆర్ జలాశయం నుంచి పైప్ లైన్ పనులు పూర్తి చేశామని, త్వరలో ప్రారంభిస్తామన్నారు. నీవా నది పైనా వంతెన నిర్మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, కూటమి నాయకులు చంద్ర ప్రకాష్, సురేంద్ర కుమార్, వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, కాజూరు బాలాజీ, వసంత్ కుమార్, ఆముద, రాజేష్ కుమార్ రెడ్డి, సుబ్బానాయుడు, రఘు, మోహన్ రాజ్, నరేష్, మాజీ ప్రజాప్రతినిధులు, యూనిట్, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ, నగర, మండల, అనుబంధ సభ్యులు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి సిటియం రోడ్డులో ఘనంగా మొక్కలు నాటిన.

## బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్...

**పర్యావరణ పరిరక్షణ పిలుపు..**





ఎమదనపల్లి ,(కింగ్ )

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మదనపల్లి పట్టణంలోని సిటియం రోడ్డులో బహుజన యువసేన ( బివైఎస్) సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులందరూ కలిసి రోడ్డు ఇరువైపులా,ఖాళీ స్థలాలలో వలు రకాల మొక్కలను నాటారుఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో కాలుష్యం కోరల్లో చిక్కుకుంటున్న సమాజాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చడమే మన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి ఇటువంటి సామాజిక కార్యక్రమాలు ఎంతో అవసరమని, రాబోయే రోజుల్లో బివైఎస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పునీత్ కుమార్ స్పష్టం చేశారు.ఎఈ కార్యక్రమంలో బహుజన యువసేన ముఖ్య నాయకులు, యువకులు మరియు స్థానికులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలకు నీళ్లు పోసి, వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు.

# మండిపల్లి వీరాభిమానులు షేక్ అక్రమ్, నడింపల్లి అశోక్ లకు..

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకుడు మౌర్య రెడ్డి..





రాయచోటి ,(కింగ్ )

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభి. వానులు చిన్నమండెం మండల మైనార్టీ నాయకుడు షేక్ అక్రమ్ మరియు కొత్తపల్లి గ్రామం నడింపల్లి అశోక్ ల జన్మదిన సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టిడిపి యువ నాయకుడు మిన్నం రెడ్డి. మౌర్యా రెడ్డి, టీడీపీ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు అక్రమ్,అశోక్ లు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తమ జన్మదిన సంబరాలకు మౌర్యా రెడ్డి రావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు కొనియాడారు.

# బెంగళూరుకు చెందిన దత్త ఇనిస్ట్యూట్ తో ఒప్పందం కుదుర్చుకున్న..

## మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ..

**వివరాలు తెలియజేసిన వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి యువరాజ్.**







మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగం వారు, బెంగళూరుకు చెందిన దత్తా ఇన్స్టిట్యూట్ ల మధ్య విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ, ఉపాధి అవకాశాల లక్ష్యంగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారని వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దత్తా ఇన్స్టిట్యూట్ హెడ్ -ఆపరేషన్స్ అభిలాష్ బెల్లం, లీడ్ లెర్నింగ్ పార్టనర్ నాగ చరణ్ కొణిదెల, లక్ష్మీధర్, డీన్- స్కూల్ అఫ్ మేనేజిమెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థులను భవిష్యత్ ఉద్యోగ విపణి అవసరాలకు సిద్ధం చేయడంలో ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలవనుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ ), డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీలు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ప్రత్యేక శిక్షణ, వర్క్షాపులు, సర్టిఫికేషన్ కోర్సులు, పరిశ్రమ నిపుణుల ఉపన్యాసాలు, అభ్యాస అవకాశాలు కల్పించనున్నారు. అలాగే ఇంటర్న్షిప్‌లు, ఉద్యోగార్హత పెంపు కార్యక్రమాలు, కెరీర్ మార్గదర్శకత్వం, పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం, ప్లేస్మెంట్ సహాయాన్ని అందించడం ద్వారా విద్యార్థుల వృత్తిపరమైన సామర్థ్యాలను మరింత మెరుగుపరచనున్నారు. విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తూ, విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధమైన నైపుణ్యవంతులుగా, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులుగా తీర్చిదిద్దడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, డీన్- స్కూల్ అఫ్ మేనేజిమెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్-ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సురక్షిత ప్రయాణం, భద్రతకు ప్రాధాన్యత.

**ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు..**

**స్కూల్ ఆటోలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్...**





మదనపల్లి ,(కింగ్ )


పాఠశాల విద్యార్థుల భద్రతే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం రాయచోటి ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతున్న స్కూల్ ఆటోలపై 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆటో డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ వంటి కీలక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆశకు పోయి పరిమితికి మించి విద్యార్థులను ఆటోల్లో ఎక్కించి వారి ప్రాణాలతో చెలగాటమాడొద్దని తీవ్రంగా హెచ్చరించారు. ఆటో నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలతో పాటు భద్రతా ప్రమాణాలను విధిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## జడ్పీ జనరల్ బాడీలో లేవనెత్తిన ప్రజా సమస్యలపై శాఖల వారీ సమీక్షలు

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల ,(కింగ్ )




ఉద్యోగ సంఘాలు, జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం, జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 30 గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ఉండగా, నంద్యాల జిల్లాలో 15 ఉద్యోగ సంఘాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులుహా 126 సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఉద్యోగుల నుంచి ప్రధానంగా సెలవుల మంజూరు, ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల మంజూరులో జాప్యం, కారుణ్య నియామకాల ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లలో కోతలు, చిన్నచిన్న సెలవులకైనా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్న అంశాలను తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, మిగిలిన అంశాలను సమావేశ మినిట్స్ రూపంలో రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 17 తర్వాత జిల్లా స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సమీక్ష చేపడతామని కలెక్టర్ తెలిపారు. జడ్పీ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలపై శాఖల వారీ సమీక్షలు నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. దొర్నిపాడు మండల పరిధిలోని పాఠశాలలో ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ శిథిలావస్థకు చేరి విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన విషయం, కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో పాఠశాల అప్‌గ్రేడ్ అయినప్పటికీ విద్యార్థులు చెట్ల కింద చదువుకుంటున్న పరిస్థితిని సంబంధిత అధికారులు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్రాహ్మణకొట్కూరు ప్రాంతంలో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యను పరిష్కరించాలని ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.హొగిరిజన గ్రామాల్లో ఆర్టీఎస్ఎస్ పథకం అమలు, గడివేముల ప్రాంతంలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా, సోమాపురం గ్రామంలో ఇళ్లపైకి వాలుతున్న విద్యుత్ తీగలు, బీసీ వెల్ఫేర్ పాఠశాలలకు సోలార్ గీజర్ల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి 167కే, 340సీ పనుల సందర్భంగా అనుమతులు లేకుండా మట్టి తరలింపు, పైప్‌లైన్ల ధ్వంసం, బ్రాహ్మణకొట్కూరు సమీపంలో రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే దారులు మూసుకుపోవడం వంటి సమస్యలకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు కురుకుంద, బైరప్ప చెరువులకు సంబంధించిన నీటి విడుదల అంశాలపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించాలన్నారు. అలాగే ఎస్సీ కమిషన్‌కు సంబంధించిన పెండింగ్ పిటిషన్లు, కొత్తగా వచ్చిన వినతులు సహా అన్ని అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

# అర్జీదారులకు నాణ్యమైన ఎండార్స్మెంట్ అందించాలి

# పీజీఆర్ఎస్‌లో 408 ప్రజా దరఖాస్తుల స్వీకరణ

## ప్రజల సంతృప్తే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి స్వీకరించే ప్రతి అర్జీకి నాణ్యమైన, స్పష్టమైన ఎండార్స్మెంట్ అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం





కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్ఓ రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కార ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందన్నారు. అర్జీ స్వీకరణ నుంచి ఎండార్స్మెంట్ జారీ చేసే వరకు ప్రజల సంతృప్తి స్థాయిని ఉన్నతాధికారులు ఫోన్ కాల్స్ ద్వారా తెలుసుకుంటున్నారని తెలిపారు. పాణ్యం తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించిన 19 ఫోన్ కాల్స్‌లో ప్రజలు వంద శాతం సంతృప్తి వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఎండార్స్మెంట్ అర్జీదారునికి సులభంగా అర్థమయ్యే స్పష్టమైన తెలుగు భాషలో ఉండాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి ముందు సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసి, విచారణ నిర్వహించి, అనంతరం సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించడంతో పాటు, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో వారు అనుసరించాల్సిన న్యాయపరమైన మార్గాలను కూడా వివరించాలని సూచించారు.

సీఎంఓ కార్యాలయం నుంచి జిల్లాకు సంబంధించిన పలు అర్జీలను పరిశీలిస్తూ, ఫిర్యాదు స్వరూపం, దానికి అధికారులు ఇచ్చిన ఎండార్స్మెంట్ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు అవగాహన కల్పించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత పెంచేందుకు అర్జీదారులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి కోసం ఐగాట్ కర్మయోగి వేదికలో అందుబాటులో ఉన్న కోర్సులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యాలయాల కార్యకలాపాలన్నీ ఈ-తపాల్ ద్వారానే పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారిన ప్రభుత్వ పాఠశాల భవనాలు, హాస్టళ్లు, వైద్యశాలలను గుర్తించి, విద్యార్థులు మరియు ప్రజల భద్రత దృష్ట్యా వాటిని కూల్చివేసేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 944 అర్జీలు పెండింగ్

వన్ మంత్ - ఫోర్ విజిట్స్' కార్యక్రమంలో భాగంగా గత నెల నాలుగు వారాలపాటు ఆళ్లగడ్డలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మొత్తం 2,074 అర్జీలు స్వీకరించగా, వాటిలో 1,130 అర్జీలు పరిష్కారమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 944 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, అందులో రెవెన్యూ శాఖకు చెందిన 494, సర్వే సంబంధిత 177 అర్జీలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. పెండింగ్ దరఖాస్తులను గురువారంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# డోన్ పోలీస్ స్టేషన్‌పై టీడీపీ నాయకుల దాడి ప్రజాస్వామ్యంపై దాడే

డోన్,(కింగ్ )




ప్రేమ జంట వ్యవహారంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న అధికార పార్టీ నాయకులపై వెంటనే కేసులు నమోదు చేయాలి పోలీస్ స్టేషన్‌లను టీడీపీ కార్యాలయాలుగా మార్చే ప్రయత్నాలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోంది డోన్ పోలీస్ స్టేషన్‌లో ప్రేమ జంట వ్యవహారాన్ని ఆసరాగా చేసుకుని టీడీపీ నాయకులు పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి ఎస్ఐపై దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత దుర్మార్గమైన, రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పట్టణ కార్యదర్శి మోటార్ రాముడు తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు అధికారులనే బెదిరిస్తూ, పోలీస్ స్టేషన్‌లోనే అధికార పార్టీ నాయకులు వీరంగం సృష్టించడం రాష్ట్రంలో అధికార అహంకారం ఏ స్థాయికి చేరుకుందో తెలియజేస్తోందన్నారు.

ప్రేమ జంట వ్యవహారంలో పోలీసులు చట్ట ప్రకారం విచారణ జరపాల్సి ఉండగా, టీడీపీ నాయకులు న్యాయస్థానాలకన్నా తామే పెద్దవాళ్లమన్నట్లుగా వ్యవహరించి పోలీస్ స్టేషన్‌లో జోక్యం చేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థపై బహిరంగ దాడేనన్నారు. మీడియా సమక్షంలోనే ఎస్ఐపై దౌర్జన్యం జరిగినా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐపై దాడి చేస్తే, రేపు సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో చట్ట పాలన ఉందా? లేక అధికార పార్టీ నాయకుల పాలన సాగుతోందా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజల రక్షణ కేంద్రాలైన పోలీస్ స్టేషన్‌లు టీడీపీ నాయకుల అడ్డాలుగా మారడం అత్యంత ప్రమాదకర పరిణామమని హెచ్చరించారు అవినీతి, అక్రమాలను ప్రశ్నించిన సీపీఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, రైతులపై మాత్రం వెంటనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసులు, అధికార పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్‌లోనే దౌర్జన్యానికి పాల్పడినా ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇదే సంఘటన ప్రతిపక్ష నాయకులు చేసి ఉంటే ఇప్పటికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం సహా అనేక కేసులు పెట్టి జైలుకు పంపేవారని అన్నారు.

డోన్ పోలీస్ స్టేషన్ ఘటనపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఎస్ఐపై దాడికి పాల్పడిన టీడీపీ నాయకులను అరెస్టు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌ల ఎదుట నిరసనలు, ధర్నాలు నిర్వహించి ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చట్టం అందరికీ సమానమైతే చర్యలు తీసుకోండి... లేకపోతే ప్రభుత్వం అధికార పార్టీ నాయకుల అక్రమాలకు వత్తాసు పలుకుతోందని ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడుతుందని ఎన్. రంగనాయుడు స్పష్టం చేశారు.

# నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఘనంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ!

నంద్యాల ,(కింగ్ )



నంద్యాల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గారు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నంద్యాల దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున నంద్యాల నాయకులు రాచమడుగు చందు మరియు సుందర్ గారు ప్రత్యేకంగా పాల్గొని, లబ్ధిదారులకు పరికరాల పంపిణీలో తమ వంతు సహకారాన్ని అందించారు.

సమాజంలో వెనుకబడిన, ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా అండగా నిలవడం అభినందనీయం. భవిష్యత్తులోనూ ప్రజా సేవలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందనీ తెలిపారు.ఆ కార్యక్రమం అనంతరం దివ్యంగులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీ శబరి గారు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు,సుందర్ పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 113 ఫిర్యాదులు.

## ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశాలు.

## చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా.

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

నంద్యాల ,(కింగ్ )



నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 15-06-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 113 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.

# సామూహిక మరుగుదొడ్డి స్థలములో నిర్మాణం ఆపాలి.



రుద్రవరం. ,(కింగ్ )



మండల కేంద్రం రుద్రవరం లోని రజక పేటకు చెందిన మహిళలు తమ కాలనీ సమీపం లోని బహిర్భూమికి వాడుకుంటున్న స్థలంలో హాస్పిటల్ నిర్మాణం చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం రుద్రవరం మండల తహశీల్దార్ నాగవీణకు వారు వినతి పత్రం అందజేశారు.

రజక పేటకు చెందిన మహిళలు సుదీర్ఘకాలంగా బహిర్భూమికి వెళ్లేందుకు వాడుకుంటున్న ఖాళీ స్థలాన్ని, హాస్పిటల్ నిర్మాణం కోసం అధికారులు ఎంపిక చేశారు. ఇప్పటికే ఆ స్థలాన్ని జేసీబీ సాయంతో చదును చేయడంతో, తమకు ఇబ్బందులు తప్పవని మహిళలు ఆందోళన చెందుతున్నారు.


హాస్పిటల్ నిర్మాణాన్ని వ్యతిరేకించని గ్రామస్తులు, దానిని వేరొక అనువైన చోట నిర్మించాలని కోరుతున్నారు. బహిర్భూమికి వెళ్లే స్థలం ఆక్రమణకు గురైతే తమకు మరుగుదొడ్ల సమస్య తీవ్రమవుతుందని, కాబట్టి ఆ స్థలంలో తక్షణమే మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించి తమకు సౌకర్యాలు కల్పించాలని తహశీల్దార్‌ను కోరారు.

# జూన్ 17న టిక్కే మార్కెట్ యార్డులో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" భారీ కార్యక్రమం

జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి.

సంక్షేమ ఫలితాలను ప్రతిబింబించేలా స్టాళ్లు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




నంద్యాల ,(కింగ్ )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాల విజయవంత నిర్వహణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఈ నెల 17న టిక్కే మార్కెట్ యార్డులో "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 5 వేల మంది పాల్గొననున్నారని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకొని జర్మన్ హ్యాంగర్ పందిళ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న స్టాళ్లు ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను ప్రతిబింబించేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. మొత్తం 19 శాఖల స్టాళ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్టీసీ, డీఆర్‌డీఏ, వ్యవసాయం, మెప్మా, పశుసంవర్ధక శాఖ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, టూరిజం, ఆర్‌డబ్ల్యూఎస్, శానిటేషన్, పోలీసు శాఖ, మత్స్యశాఖ తదితర విభాగాలు తమ శాఖల విజయాలను ప్రజలకు వివరించేలా ప్రదర్శనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీపీఓ ఆధ్వర్యంలో పీ4 కాన్సెప్ట్‌కు సంబంధించిన ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సహకార శాఖ ఆధ్వర్యంలో పీఏసీఎస్‌ల ద్వారా పెట్రోల్ బంకులు, జనఔషధి కేంద్రాలు, బియ్యం విక్రయాలు, తేనె, బెల్లం ఉత్పత్తుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న విధానాన్ని ప్రదర్శించాలని సూచించారు. జలధార కార్యక్రమం కిందహౌ హౌకాస్కేడ్ నంబర్-26 పరిధిలో నాలుగు చెరువులను అనుసంధానం చేస్తూ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు రాష్ట్రస్థాయిలో ప్రశంసలు పొందాయని కలెక్టర్ పేర్కొన్నారు.

అన్ని శాఖలు 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు, ఖర్చులు, లబ్ధిదారుల వివరాలను వెంటనే సీపీఓ కార్యాలయానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, డొక్కా సీతమ్మ, సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర, పింఛన్లు, స్త్రీ శక్తి, డీఆర్‌డీఏ జీవనోపాధి కార్యక్రమాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టులు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సంక్షిప్తంగా నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

రిజిస్ట్రేషన్లు, శిక్షణలు, మ్యాపింగ్ ప్రక్రియలను తక్షణమే పూర్తి చేయాలి

జిల్లా స్థాయి యోగా పోటీల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

నంద్యాల ,(కింగ్ )



జిల్లాలో యోగాంధ్ర - 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న అన్ని కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో యోగాంధ్ర కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,హౌయోగాంధ్ర యాప్‌లో పౌరుల నమోదు ప్రక్రియలో జిల్లా ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన సుమారు 4 లక్షల మంది సభ్యులు, ఉపాధి హామీ పథకం కింద రెండున్నర లక్షల మంది ఉపాధి శ్రామికులు, 22 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఏడు వేల మంది ఉపాధ్యాయులు, అలాగే 4,500 మంది స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డు సిబ్బంది ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరిని యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక దశలో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 17న యోగాంధ్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా అసోసియేషన్ సభ్యులు, జిల్లా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 6.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొని యోగా సాధనపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ సూరజ్‌హౌధనుంజయ్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సిటిజన్ రిజిస్ట్రేషన్, మెనూ మ్యాపింగ్, యోగా పోటీల నిర్వహణ, ట్రైనర్-టు-సిటిజన్ మ్యాపింగ్, సిటిజన్ ట్రైనింగ్ అనే ఐదు కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు, వేదికలు యాప్‌లో నమోదు చేయడం, శిక్షణ పొందుతున్న పౌరుల వివరాలను అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మిడ్తూరు, జూపాడుబంగ్లా, ఆత్మకూరు, నందికొట్కూరు మండలాలు మెరుగైన పనితీరు కనబరిచాయని అభినందించారు. మరోవైపు నంద్యాల అర్బన్, బేతంచెర్ల అర్బన్, పగిడ్యాల, ప్యాపిలి, బనగానపల్లి ప్రాంతాల్లో అధిక శాతం పనులు పెండింగ్‌లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా నంద్యాల అర్బన్ పరిధిలో లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్లు జరగలేదని పేర్కొంటూ సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. సిటిజన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత సులభమని, ఆధార్ నంబర్, ఓటీపీ ధృవీకరణతో పాటు ప్రాథమిక వివరాలు నమోదు చేస్తే సరిపోతుందని కలెక్టర్ వివరించారు. అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహించిన యోగా పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతల కోసం జిల్లా స్థాయి పోటీలను మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, పోటీదారులు ఉదయం 8.30 గంటలకల్లా వేదిక వద్దకు చేరుకునేలా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేకాధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

రూ.4 కోట్ల విలువైన సహాయక పరికరాల పంపిణీ

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ,(కింగ్ )

సమాజంలోని విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు స్వయం సమృద్ధితో జీవించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఏడీఐపీ (ూణ×ూ) పథకం కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరితో కలిసి కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, బ్యాటరీ సైకిళ్లు, వినికిడి యంత్రాలు, వాకింగ్ స్టిక్స్, వృద్ధులకు చేతికర్రలు తదితర సహాయక పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే సుమారు 5 వేల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వివిధ సహాయక పరికరాల మంజూరుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలు తమ పరిసరాల్లోని అర్హులకు చేరవేసి వారికి తోడ్పడాలని కోరారు. దివ్యాంగుల పెన్షన్ల పెంపు అంశంపై స్పందిస్తూ, 90 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగి పూర్తిగా ఇతరులపై ఆధారపడే వ్యక్తులకు ప్రత్యేక నిబంధనల మేరకు అధిక పెన్షన్ అందజేస్తున్నట్లు వివరించారు. అర్హుల వివరాలను వైద్య నిపుణులతో కూడిన మెడికల్ బోర్డు పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ. 16 కోట్ల నిధులు కేటాయించిందని, మరింత మంది లబ్ధిదారులకు మద్దతు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో 24,679 మంది దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 15.26 కోట్ల మేర పెన్షన్లు అందుతున్నాయని, అదనంగా డయాలసిస్ మరియు మంచానికే పరిమితమైన పక్షవాతం బాధితులకు ప్రత్యేకంగా రూ. 1.53 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. దివ్యాంగులకు సామాజిక భద్రతతో పాటు రవాణా సౌకర్యాలను కూడా ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం తరహాలోనే దివ్యాంగ శక్తి కార్యక్రమం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలి. జిల్లాలో ఇప్పటివరకు 1.42 లక్షల మంది దివ్యాంగులు ఈ సేవలను వినియోగించుకుని రూ. 58.64 లక్షల విలువైన ప్రయాణ సౌకర్యం పొందినట్లు వెల్లడించారు. హౌసింగ్ ఫర్ ఆల్ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాల మంజూరు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్ల స్థలాల కోసం స్వర్ణగ్రామ్, స్వర్ణవార్డ్ కార్యాలయాల్లో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని, సాధారణ వినతిపత్రాలు సమర్పించడం ద్వారా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులను రెవెన్యూ అధికారులు, సంబంధిత విభాగాలు పరిశీలించిన అనంతరం తుది అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీంకో సంస్థ కీలక పాత్ర పోషించిందని కలెక్టర్ కొనియాడారు. గత మూడు వారాలుగా సంస్థకు చెందిన సిబ్బంది జిల్లాలోనే ఉండి లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా పరికరాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అలీంకో ద్వారా గుర్తించిన 1,847 మంది దివ్యాంగులకు దాదాపు రూ. 4 కోట్ల విలువైన సహాయక పరికరాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విభిన్న ప్రతిభావంతులలో ఉన్న ఆత్మవిశ్వాసం, పట్టుదల సమాజానికి ఆదర్శమని, వారి ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న తల్లిదండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు

పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తగిన స్థలం గుర్తించి త్వరలో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, స్థలాల కబ్జా, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని హామీ ఇచ్చారు. దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నారాయణస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, ఉమ్మడి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాతిమా, ఆర్డీఓ విశ్వనాథ్ మున్సిపల్ కమిషనర్ శేషన్న, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."